

నెలాఖరు వరకూ ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఈ నెల 31 వరకు ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తామని, జిల్లాలో ఇప్పటికే నూరుశాతం పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలు రెండు రోజుల్లో మూసి వేస్తామని జెసి ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం పంట కోత పనులు దాదాపు పూర్తి అవుతున్నాయన్నారు. జిల్లాలో అంచనా వేసిన వరి సేకరణ 3.23 లక్షల మెట్రిక్ టన్నులు కాగా నేటికి 1390.240 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు. రైతులకు రూ.152.68 కోట్లు మేర చెల్లింపులు చేశామన్నారు. ఇప్పటికే జిల్లా పరిధిలో సీతానగరం, కోరుకొండ, గోకవరం మండలాల మినహా మిగిలిన ప్రాంతంలో 100 శాతం ధాన్యం కోతలు పూర్తి అయ్యాయన్నారు. ఈ మండలాల్లో రెండు, మూడు చోట్ల మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నెలాఖరు వరకు నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర స్థాయి బాలికల క్రికెట్ పోటీలు ప్రారంభం

ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ తలారి

ప్రజాశక్తి - దేవరపల్లి

అండర్-17 రాష్ట్ర స్థాయి బాలికల క్రికెట్ పోటీలు దేవరపల్లి మండలం పల్లంట్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ప్రారంభమయ్యాయి. కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ముఖ్యఅతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో కలెక్టర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా నాడు-నేడుతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకూడదని లక్ష్యంతో అమ్మఒడి పథకం కింద రూ.15 వేలను ప్రతి ఏడాది జమ చేస్తున్నారన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, విద్యా కానుక వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చి బాలికలు క్రికెట్ పోటీలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంఎల్ఎ తలారి వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజున క్రీడా సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా ట్యాబ్‌లను విద్యార్థులకు అందించారు. తొలుత కలెక్టర్, ఎంఎల్ఎ క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పావురాలను వదిలి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. 21, 22, 23 తేదీల్లో మూడు రోజులు పాటు నిర్వహించే ఈ పోటీల్లో 250 మంది బాలికలు, 100 సిబ్బంది పాల్గొంటున్నారు. విజేత జట్లలో సభ్యులు జాతీయస్థాయిలో ఆడేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జి.జనార్ధనరావు, నియోజకవర్గ ఆటల పోటీల పరిశీలకులు జివి, నాలుగు మండలాల జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ మాధవీలత



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ తలారి



బాలికల క్రికెట్ జట్టుతో కలెక్టర్, ఎంఎల్ఎ తదితరులు

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిందని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. బుధవారం రోటరీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొవ్వూరు నియోజకవర్గంలో మొత్తం 2,109 మందికి 6,74,88,000 రూపాయల విలువ చేసే ట్యాబులను పంపిణీ చేశామని తెలిపారు. వీరిలో 1911 మంది విద్యార్థులు, 213 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో 30 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు వీటిని అందించామని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు బై జూస్ ఫ్రీ కంటెంట్‌తో సాంకేతిక పరిజ్ఞానం అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వల్లభ శెట్టి గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, రుత్తల భాస్కరరావు, కౌన్సిల ర్లు అక్షయ పాత్ర శ్రీనివాసరవీం ద్ర, బండి పట్టాభి రామారావు, ఎంఇఒలు జె.కెంపురత్నం, వి.ఖాదర్‌బాబు, కె.వివేకానంద, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైకత శిల్పంతో జగన్‌కు శుభాకాంక్షలు

కడియం : సిఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కడియంలో ఏర్పాటు చేసిన సైకతశిల్పం పలువురిని ఆకట్టుకుంది. వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు ఆధ్వర్యంలో ఒడిశాకు చెందిన సైకత శిల్పులు దీన్ని చెక్కారు. ఆంధ్రప్రదేశ్ రేఖా చిత్రం, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శిల్పం, హార్ట్ బీట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు, జై జగన్ వంటి స్లోగన్‌లతో దీన్ని తీర్చిదిద్దారు. ఆరు లారీల ఇసుకతో 25 అడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేశామని కళాకారులు దశరథ్ మహంతో, బాబుల్ తెలిపారు. ఈ కళాఖండాన్ని కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతిఏడూ గిరజాల బాబు వినూత్నంగా శుభాకాంక్షలు చెబుతుంటారు. అందులో భాగంగా ఈ ఏడాది సైకిత శిల్పాన్ని ఏర్పాటు చేశారు.



సైకత శిల్పం వద్ద గిరిజాల బాబు

18 పేజెస్ అందర్నీ ఆకట్టుకునే చిత్రం

ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో నిఖిల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ప్రముఖ దర్శకుడు సుకుమార్ అందించిన కథతో నిర్మించిన 18 పేజెస్ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని హీరో నిఖిల్ చెప్పారు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా బుధవారం నగరానికి వచ్చిన నిఖిల్, సరయూరాయ్, దినేష్ తేజ్ గీత అప్సర థియేటర్ వద్ద సందడి చేశారు. ఈ సందర్భంగా గీత అప్సర థియేటర్లో 18 పేజెస్ సినిమా ప్రీ రిలీజ్ ట్రైలర్‌ను హీరో నిఖిల్ విడుదల చేశారు. అనంతరం యూనిట్‌తోకలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 18 పేజెస్ సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ఈనెల 23న విడుదల కానున్న ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందన్నారు. గీతా ఫిలింస్ వంటి పెద్ద బ్యానర్లో సినిమా నిర్మించామన్నారు. తాను ఇలాంటి జోనర్‌లో నటించడం మొదటిసారి అని తెలిపారు. సినిమా సంచలనాలు క్రియేట్ చేస్తుంది ఆశాభావం వ్యక్తం చేశారు. రాజమండ్రి అంటే తనకు చాలా ఇష్టమని, హ్యాపీ డేస్ సినిమా నుంచి తనను ఇక్కడి ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో సరయూరాయ్, దినేష్ తేజ్, గీతా ఫిలింస్ మేనేజర్ వెంకటేశ్వరరావు, థియేటర్ మేనేజర్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హీరో నిఖిల్

అంబేద్కర్ విగ్రహ ధ్వంసం నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - నిడదవోలు, బిక్కవోలు

పందలపాకలో అంబేద్కర్వ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. బిక్కవోలు మండలం పందలపాకలో దళితులు నిర్వహిస్తున్న ఆత్మగౌరవ పోరాటానికి నిడదవోలు చర్చిపేట దళితులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. పందలపాక ఎస్‌సి కాలనీకి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. పందలపాక గ్రామంలో ఎస్‌సి కాలనీలో ఉన్న ప్రాంతానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే గ్రామ తీర్మానంతో భూమిని ప్రభుత్వానికి అప్పగించారన్నారు. కాని కొంత మంది దుండగులు రాత్రికిరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టారన్నారు. ఇది దళితులను అవమానించడమేనన్నారు. ఇలాంటి దుశ్చర్యలు వైసిపి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ నిర్మాతను అవమానించడం సరికాదన్నారు. దీనికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజేష్‌శేఖర్, దుర్గాప్రసాద్, సతీష్, కృష్ణ, సత్యానందం, జి.అశోక్ తదితరులు పాల్గొన్నారు. బిక్కవోలు మండలం పందలపాకలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని జై భీమ్ భారత్ పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఏనుగుపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ పోసుబాబు, ఎంపిడిఒ ఝాన్సీకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుంగ సతీష్‌కుమార్, బత్తుల సూరిబాబు, చెల్లూరి రాజు, మచ్చ అప్పారావు, పాల్గొన్నారు.



నిడదవోలులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దళితులు



నియామకపత్రం అందుకుంటున్న అలీషా

జిల్లా వక్స్ బోర్డు డైరెక్టర్‌గా అలీషా

గోకవరం : తూర్పుగోదావరి జిల్లా వక్స్ బోర్డ్ డైరెక్టర్‌గా సయ్యద్ షేర్ అలీషా నియమితులయ్యారు బుధవారం గోకవరంలో జరిగిన సిఎం జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ఆయనకు నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆలీషా వక్స్ బోర్డు డైరెక్టర్‌గా సక్రమంగా విధులు నిర్వహించి ముస్లిముల సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు డి.శ్రీరంగరమేష్, వైసిపి మండల కన్వీనర్ పి.రాంబాబు, వైస్ ఎంపిపి ఎం.మైనర్‌బాబు, నాయకులు ఎస్.వీరబాబు, ఎస్.రమణ, డి.తమ్మన్నదొర నాయకులు పాల్గొన్నారు.

తాడిపర్రులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఉండ్రాజవరం : రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై టిడిపి నిర్వహిస్తున్న 'ఇధేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం తాడిపర్రులో 2వ రోజైన బుధవారమూ నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రజలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, నాయకులు పెండ్యాల గోవిందరావు, గారపాటి సత్యనారాయణ, కత్తుల సునీంద్రబాబు, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు వేడుకలను వైసిపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించాయి. భారీ కేకులు, బాణసంచా కాల్పులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పేదలకు దుస్తులు, అన్నదానం నిర్వహించారు. **రాజమహేంద్రవరంలో** జగన్ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని రుడా చైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్, వైసీపీ సీనియర్ నాయకుడు అజ్జరపు వాసు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలను సిటిఆర్ఐ సమీపంలోని దానవాయిబాబు గుడి సెంటర్లో వినూత్నరీతిలో నిర్వహించారు. ఒక్కో పథకంలో 20 మంది లబ్ధిదారులు చొప్పున మొత్తం మొత్తం 14 పథకాలకు సంబంధించిన లబ్ధిదారులు వారి వారి స్టాల్స్‌లో కేకులు కట్ చేశారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను రుడా చైర్మన్ షర్మిళరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, వైసిపి నాయకులు కట్‌చేశారు. **గోకవరంలో** నిర్వహించిన సిఎం పుట్టిన రోజు వేడుకల్లో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,. తొలుత ఆయన పాత బస్టాండ్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్ క్రాస్ వారి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం స్థానిక ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో వికలాంగులకు ఉపకరణాలు అందించారు. తరువాత సభలో మాట్లాడారు. భారీ కేక్‌ను కట్ చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు దంపతులు, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగరమేష్, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు పాల్గొన్నారు. **ధవళేశ్వరం** కాటన్ బ్యారేజ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన.నాగేశ్వర్, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పాల్గొని కేక్ కట్ చేశారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. **పెరవలి** మండల పరిషత్ కార్యాలయంలో జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు చేతుల మీదగా 32 మంది క్షయ బాధితులకు పోషకాహార కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజాని, ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు వి.సత్యనారాయణ, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. పాలంగిలో నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉండ్రాజవరం ప్రధాని రహదారిపై మొక్కలు నాటారు. సత్యవాడ రోడ్డులోని జగనన్న కాలనీలో కేకును కట్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి బర్త్‌డే కేకును కట్ చేశారు. వేలివెన్నులో జడ్‌పిటిసి ఎన్.భాస్కరరామయ్య, ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. **తాళ్లపూడి** మండలం పెద్దేవంలో ఎంపిపి జె.పోసిరాజు ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజును నిర్వహించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేశారు. అన్ని గ్రామాల్లోనూ వైసిపి నాయకులు, సర్పంచుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలునిర్వహించారు. **సీతానగరం** మండల వైసిపి కన్వీనర్ ఘంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఎం పుట్టిన రోజు నిర్వహించారు. మదర్ థెరిస్సా సెంటర్లో జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకులు కట్ చేశారు. వృద్ధులు, పేదలకు పండ్లు రొట్టెలుపంచారు. ఎంపిపి గుర్రాల జ్యోత్స్న ఆధ్వర్యంలో అధికారులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటారు. **కొవ్వూరు రూరల్** సుందరసాయి కల్యాణ మండపంలో మెగా వైద్య, నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసపత్రిలో రోగులకు, వాత్సల్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు అందించారు. మదర్ థెరిసా చిల్డ్రన్స్ హోంలో కేకు కట్ చేసి పంచారు. క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, వైస్ చైర్మన్ మన్నే పద్మ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. **బిక్కవోలు** మండలం కొంకుదురు సచి వాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సత్తి వీరమణి, జడ్‌పిటిసి రొంగల పద్మావతి, ఎంపిటిసి సభ్యులు పివివి.సత్యనారాయణరెడ్డి, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. కేట్ కట్ చేసి మిఠాయిలు పంచారు. **కడియం** మండలంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు ఆధ్వర్యంలో సిఎం పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. వేమగిరిలో మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం ఆధ్వర్యంలో వద్ధులకు, ఆటో కార్మికులకు వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ చేతులమీదుగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కడియపులంకలో తిరుమలశెట్టి వాసు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కడియంలో ఎస్.పట్టాభి నూతనంగా ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. **గోపాలపురం** మండలంలోని రాజంపాలెం పంచాయతీ వద్ద సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, వైసిపి నాయకులు కురుకూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. గోపాలపురం పంచాయతీ వద్ద సర్పంచ్ పైడి శిరీష, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొని కేక్ కట్ చేశారు.



రాజమహేంద్రవరంలో కేకు కట్ చేస్తున్న షర్మిళారెడ్డి తదితరులు




కొవ్వూరులో చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులకు దుస్తులు, పండ్లు అందిస్తున్న మంత్రి వనిత



గోపాలపురం మండలంలో కేకు కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు

కార్టూ'నిజం'



తొలి కేబినెట్ సమావేశంలోనే ఒపిఎస్‌కు ఆమోదం

గోకవరంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం మూడో వార్డులో ఎంపిపి సుంకర శ్రీవల్లి ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు . ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ఆయనకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఆయన ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటి అమలుపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగరమేష్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు సుంకర వీరబాబు, వి.ప్రసాద్, డి.తమ్మన్నదొర, ఎస్.రమణ తదితరులు పాల్గొన్నారు.

'చెల్లుబోయిన'కు అభినందనలు

ప్రజాశక్తి-కడియం

టిడిపి జోన్-2(ఐదు జిల్లాల) బిసి విభాగ సమన్వయ కర్తగా నియమితులైన వేమగిరికి చెందిన చెల్లుబోయిన శ్రీనివాస్‌కు పలువురు ప్రముఖులు బుధవారం అభినందనలు తెలిపారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఓ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు, చెల్లుబోయిన శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని, శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు, తదితర నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

ఇన్ఫినిటీ పదంతో రామానుజన్ చిత్రం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణానికి చెందిన నారాయణ పాఠశాల పదో తరగతి విద్యార్థిని కైవల్యారెడ్డి జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని ఆయన ప్రపంచానికి అందించిన ఇన్ఫినిటీ అనే పదంతో చిత్రీకరించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పలువురు అభినందించారు.



రామానుజన్ చిత్రంతో కైవల్యరెడ్డి

ఉపాధి పనుల్లో లోపాల గుర్తింపు

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఎన్ఆర్‌జిఎస్ ద్వారా తాళ్లపూడి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో పలు లోపాలను గుర్తించామని డ్వామా పీడీ రాంగోపాల్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామాల్లో తమ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో ఇంజినీరింగ్ అధికారి నిర్లక్ష్యం వెల్లడైందన్నారు. ఎక్కువగా వేసినట్లుగా చెబుతున్న మొక్కలు మాయమయ్యాయని, వీటిని రికవరీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. కొన్నిచోట్ల సిమెంట్ బస్తాల లెక్కల్లోనూ తేడా గమనించామన్నారు. ఈ ఆడిట్‌లో ఎంపిడిఒ ఎం.రాజశేఖర్, ఎపిడి అప్పలరాజు, ఎస్ఆర్‌పి.జగన్నాథం, డిఆర్‌డిఎ సిబ్బంది మాలతి, టిఎ శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక విధానంతో దళారులకు చెక్

జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ తనూజ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ధాన్యం కొనుగోళ్లలో నూతన సాంకేతిక విధానంతో దళారులకు చెక్ పెట్టామని, ప్రస్తుతం కొనుగోళ్లలో ఎటువంటి సమస్యలు లేవని, ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ ఆర్.తనూజ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాశక్తి దినపత్రిలో 'ధాన్యం కొనుగోళ్లలో దళారుల హవా' అనే శీర్షికన వచ్చిన కథనంపై ఆమె స్పందించారు. కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను అరికట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన సాంకేతిక విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ విధానంలో దళారీలకు ఆస్కారం లేకుండా నేరుగా రైతు నుంచే ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 239 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఏవైనా సమస్యలు వస్తే తహశీల్దార్, వ్యవసాయఅధికారి, పౌర సరఫరాల ఉప తహశీల్దార్, టెక్నికల్ అసిస్టెంట్, విఆర్ఒ ఆధ్వర్యంలో సత్వరమే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఈ నెల 19 వరకూ 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 34,299 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. సోమవారం నాటికి రూ. 109.11 కోట్లు, మంగళవారం నాటికి రూ.152.68 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశామని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నిమిత్తం 70 లక్షల సంచులు అవసరం కాగా ఇప్పటికి 35 లక్షలు సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. తిరిగి మరల వాటినే వాడకంలోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దళారీలకు ఆస్కారం లేకుండా ధాన్యం కొనుగోళు జరుగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు.



ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ నాయకులు, టిడిపి నాయకులు

వైసిపి హయాంలో 27 దళిత సంక్షేమ పథకాల రద్దు

కాకినాడలో దళితుల ఆధ్వర్యంలో సమరభేరి ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన 27 దళితుల సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, జిల్లా టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. దళిత సంక్షేమాన్ని, అభివృద్ధిని నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో కాకినాడలో దళితుల సమరభేరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కొల్లా బత్తుల వచ్చారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, టిడిపి మాజీ ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్సీఎస్టీసెల్ వర్న వంతల రాజేశ్వరి, దాట్ల బుచ్చిరాజు, వరుపుల రాజా, గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. దళితులను అందరిని ఐక్యం చేసి దళితులను మోసపోతున్న విధానాన్ని తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.



డీజిల్ బంకు వద్ద ధర్నా చేస్తున్న మత్స్యకారులు

డీజిల్ సబ్సిడీ సొమ్ములు ఖాతాల్లో వేయాలి

-పెట్రోలు బంకు యజమానుల తీరుపై మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

పెట్రోలు బంకు యజమానులు డీజిల్ సబ్సిడీ సొమ్ములు సక్రమంగా ఇవ్వడం లేదని, ప్రభుత్వం అందించే డీజిల్ సబ్సిడీ సొమ్ములు నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని కోరుతూ మత్స్యకారులు బుధవారం ఉప్పాడలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వేట మత్స్యకారులకు లీటరుకు రూ.9 చొప్పున సబ్సిడీ అంది స్తుందని అయితే గత మూడు నెలల నుండి బంకు యజమాని సబ్సిడీ సొమ్ములు ఇవ్వడం లేదని మత్స్యకారులు తెలిపారు. నెలకు ఒక బోటుకు 300 లీటర్ల డీజిల్ వేయించు కుంటామని సబ్సిడీగా నెలకు 2,700 రూపాయలు రావలసి ఉన్న బంకు యజ మాన్యం మాత్రం చెల్లించడం లేదని తెలిపారు. జగన్ సర్కార్ సంక్షేమ పథకాల సొమ్ములను నేరుగా బ్యాంకు ఖాతాలో వేస్తుండగా మత్స్యకారులకు అందించే డీజిల్ సబ్సిడీ మాత్రం బ్యాంకు ఖాతాలో కాకుండా బంకులకు ద్వారా అందిస్తుండటంతో బంకు యజమానులు మాత్రం సబ్సిడీ సొమ్మును ఇవ్వకుండా స్వాహా చేస్తున్నారని మత్స్యకారులు తెలిపారు. సుమారుగా 1500 బోట్లు ఇక్కడ ఉన్నాయని ఏ ఒక్కరికి సబ్సిడీ సొమ్ములు ఇవ్వడం లేదని తెలిపారు దీంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ కార్డులు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలో సబ్సిడీ సొమ్మును జమ అయ్యేలా చూడాలని వారు కోరారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 11 అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ సిడిపిఓ జి ఉష బుధవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని జే తిమ్మాపురం, పులిమేరు, రాయభూపాలపట్నం, గుడివాడ, గోరింట, జి.రాగంపేట, తామరాడ, గోనేడ, ఎర్రవరం గ్రామాల్లో ఒక్కొక్కటి, చిల్లంగి గ్రామంలో రెండు అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఖాళీలున్నా యన్నారు. స్థానికులైన వివాహిత మహిళలు ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాల వయసు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 31వ తేదీలోగా తమ సర్టిఫికెట్లతో దరఖాస్తు ఫారాలను అందజేయా లన్నారు. **కరప** మండలం కరప గ్రామపరిధిలో అంగన్వాడి కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల ఖాళీలు భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తాళ్లరేవు ప్రాజెక్టు సమగ్ర శిశు అభివృద్ధి సేవా అధికారిణి వి.మాధవి తెలిపారు. కరపలో సెంటరు- 6, ఓసి, కేటగిరీ అంగన్‌వాడీ కార్యకర్త, సెంటరు-8 సహాయకురాలు బిసి-సి, సెంటరు 7 బిసి-ఇ, సహా యకురాలు, సెంటరు-2 సహాయకురాలు,బిసి-డి ఖాళీలు, కూరాడ గ్రామంలో ఓసి కేటగిరీలో సహాయకురాలు ఖాళీలు వున్నాయని తెలిపారు. 21సంవత్సరాలు వయస్సు నిండి 35 సంవత్సరాలులోపు మహిళలు వుండాలి దరఖాస్తులు తాళ్ళరేవు ప్రోజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయా లని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా నాగు ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

ఛత్తిస్ గఢ్ రాష్ట్రంలోని భిలాయి లో ప్రవాసాంధ్ర ప్రజానాట్య మండలి, న్యూఢిల్లీ ఆది లీల ఫౌండేషన్ 18,19,20 తేదీలలో నిర్వహించిన అఖిల భారత నాటక పరిషత్‌లో పెద్దా పురం మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కేదారి నాగు ప్రజావాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న నుంచి ఉత్తమ మేకప్ ఆర్టిస్టు బహుమతి అందుకు న్నారు. చిలకలూరిపేట వారు ప్రదర్శిం చిన "ఆకలితో సరదాగా" నాటికలో కళాకారు లకు నాగు మేకప్ ఆర్టిస్ట్ గా పని చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, మహా పాతిన రాంబాబు, అప్పన్న నాగును అభినందించారు.



గోరేటి వెంకన్న నుంచి బహుమతి అందుకుంటున్న నాగు

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

పలాస మున్సిపల్ కమిషనర్ ఆ మున్సిపాలిటీకి చెందిన మహిళా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై వేధింపులకు పాల్పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా ప్రవర్తిం చినందుకు నిరసనగా బుధవారం పెద్దాపురం మున్సిపల్ ఎంప్లాయిస్ యూని యన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మున్సిపల్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి రవికుమార్, కార్యదర్శి పి.ఎస్.కె గాంధీ, సహాయ కార్యదర్శి పి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు డి దావీదు రాజు, కోశాధికారి ఎస్ విఎస్ మూర్తి పాల్గొన్నారు.

వినియోదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా స్థానిక పద్మనాభ కాలనీ లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తూనికలు కొలతలు శాఖ అధికారి వి.మోహన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొన్నారు. మోహన్ తూనికలు కొలతల్లో జరిగే మోసాలపై పయోగాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) -2023 కింద ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకా నంద సమావేశ మందిరంలో కలెక్టర్ కృతికా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్‌ఓ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన ఎస్ఎస్ఆర్-2023 కార్యకలాపాలపై ఇఆర్ఓ, ఏఇఆర్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజక వర్గాల ఈఆర్ఓల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా కొత్తగా ఓటరుగా నమోదు, తొలగింపు, ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించడం, బదిలీ తదితరాలకు సంబంధించి 66,499 క్లెయిమ్‌లు, అభ్యంతరాలు వచ్చాయని వీటిలో ఇప్పటివరకు 49,476 దరఖాస్తులు పరిష్కారం అయినట్లు తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఈ నెల 23 నాటికి దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తిచేయాలని సూచించారు. కాకినాడ జిల్లాలో దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ చాలా బాగా జరుగుతోం దని ఇందుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కృషిచేస్తున్న ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఏమైనా సాధ్యాసాధ్య తనిఖీలు నిర్వహించాలని నిష్పక్షపాతంగా, పారదర్శ కతతో, జవాబుదారీతనంతో దరఖాస్తుల పరిష్కారం జరగాలని భాస్కర్ సూచించారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2023లో భాగంగా నవంబర్ 19, 20 తేదీలతో పాటు డిసెంబర్ 3, 4 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2022, నవంబరు 9 నుంచి డిసెంబర్ 8 వరకు ఫారం-6 ద్వారా 35,713 దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు. ఇందులో 18-19 వయసు వారి దరఖాస్తులు 14,583 ఉన్నట్లు వెల్లడించారు. వీటితో పాటు మొత్తం దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఓలు బివి.రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వైస్ ఛైర్మన్ కె.సుబ్బారావు, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

పోలింగ్ స్టేషన్ల సందర్శన

కాకినాడ కార్పొరేషన్ : ఓటర్ల జాబితా పరిశీలకులు పి భాస్కర్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, ఈఆర్ఓ కె.రమేష్‌తో కలిసి బుధవారం కాకినాడ సిటీ నియోజక వర్గ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. బాలభవన్, గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ స్టేషన్లలో అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో సవరణలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఆయన సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ విష యంలో ఈఆర్ఓ, కమిషనర్ కె.రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట ఏఈఆర్ఓ సీతాపతి, పలువురు కార్పొరేషన్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రభుత్వం మారితేనే అభివృద్ధి



తాళ్లరేవులో పజలతో మాట్లాడుతున్న దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ ప్రభుత్వం మారితే గానీ మాకు అభివృద్ధి ఉండదని ప్రజలందరూ చెబుతున్నారన్నాని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడి వరం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. బుధవారం జి. వేమవరంలో ఆయన ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా టిడిపి నాయకులతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సర్వే ఫారాలను పూర్తి చేసి, ప్రతి ఇంటి నుంచి 92612 92612 అను నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయిం చారు. నిత్యావసర ధరలు అందుబాటులో ఉండాలన్న నిరుద్యోగ సమస్య తీరాలన్న చంద్రబాబు మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుబ్బరాజు అన్నారు. కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ , వాడ్రేవు వీరబాబు, గండి అప్పారావు నాగేశ్వరరావు, వరదరాజు, వీరన్న యాదవ్, పుణ్యమంతుల శ్రీను, లోవరాజు, కట్టా త్రిమూర్తులు, దూళిపూడి వెంకటరమణ (బాబి) తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ పరిధిలోని 13,14,15,16 వార్డులలో ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్ప ఆధ్వర్యంలో " ఇదేం కర్మ మన రాష్ట్రానికి " నిర్వహించారు వైసీపీ ప్రభుత్వ పాలనలో ధరలు పెంచడం, పన్నులు వేయడం తప్ప అభివద్ధి శూన్యమన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండదండలందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కాకినాడ రామారావు, కొరిపూరి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దాపురంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప

వినియోగంలోకి జగన్నాథపురం 2వ వంతెన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జగన్నాథపురం కోటిపల్లి బస్టాండ్ వద్ద గతంలో కుంగి పోవడంతో పూర్తిస్థాయిలో రూ. 5.25 కోట్ల వ్యయంతో ఈ బ్రిడ్జి పున్ణనిర్మాణ చేసిన రెండవ వంతెనను సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం కౌడ ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ వంతెనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్‌బషీరుద్దీన్, ఎస్ఈ సత్యకుమారి, డిఈ మాధవీ, టీపీఆర్వో కృష్ణమోహన్, స్మార్ట్‌సిటీ మాజీ ఛైర్మన్ అల్లి రాజబాబు, స్థానిక మాజీ కార్పొరేటర్ నందం, పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



వంతెనను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

క్వారీ ప్రమాద నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల క్వారీ ప్రమాదానికి బాధ్యులైన జి.సత్తిబాబు, ప్రసాద్, రెడ్డి అనే ముగ్గురు నిందితులను బుధవారం తుని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తుని రూరల్ సీఐ సన్యాసిరావు విలేకరులకు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి-పెరవలి

మండలం వెంకటరామపురం గ్రామం చెందిన బొక్క సుబ్రహ్మణ్యం కుమారుడు వయసు రెండు సంవత్సరాలు ఆరుబయట ఆడుకుంటూ ఉండగా పిచ్చకుక్క నుదుటిపై కరవడంతో స్థానిక ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి తీసుకు వెళ్ళమన్నారు అక్కడ బాలుడికి నుదుటికీ ఆపరేషన్ చేయగా లక్ష రూపాయలు ఖర్చు అయిందని బాధితుడు తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో పిచ్చ కుక్కలు పిచ్చలవిడిగా తిరిగి గ్రామస్తులు పై తిరగబడి దాడి చేస్తున్న పట్టించుకునే నాధుడు లేడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజుల నుండి విచ్చలవిడిగా కుక్కలు పెరిగిపోతున్న గ్రామపంచాయతీ వారు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు. మండలంలోని ముక్కామల ఖండవల్లి కానూరు పెరవలి ఇతర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా కుక్కలు పెరిగి దాడులు చేస్తున్న పంచాయితీ మండల స్థాయి అధికారులు ఇప్పటి వరకు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు ప్రజలు పిల్లలు వీటి బారిన పడి ప్రాణాలు మీదకు తెచ్చుకున్న అధికారులకు చీమకుట్టినట్టు లేదని పలువురు అంటున్నారు ఇకనైనా ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హోం గార్డుపై కేసు

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ హోమ్ గార్డ్ మోసుగంటి సురేష్ పై కేసు నమోదు అయ్యింది. ఈదరపల్లి కి చెందిన సానబోయిన నాగబాబు హోమ్ గార్డ్ సురేష్ దగ్గర రూ.రెండు లక్షలు అప్పుగా తీసుకున్నారు.రెండు నెలలు వడ్డీ బాకి ఉండటంతో హోమ్ గార్డ్ సురేష్ నాగబాబును ఉద్దేశించి మాట్లాడిన అసభ్య పదజాలం ఆడియోతో నాగబాబు సోమవారం ఎస్‌పి స్పందన లో ఫిర్యాదు చేశారు. ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి ఆడియో పరిశీలించి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కు ఆదేశాలు జారిచేశారు. వెంటనే కేసు నమోదు చేసి అతని పై తదుపరి చర్యలకు ఉపక్రమించారు. తనను కులం పేరుతో నాగబాబు దూషించాడనీ అంటూ హోమ్ గార్డ్ సురేష్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

లంకూరులో బుధవారం గాదంశెట్టి కృష్ణకు చెందిన తాటాకిల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. సంఘటనా స్థలానికి సీతానగరం పోలీసులు చేరుకుని పరిశీలించారు. జనసేన నాయకులు బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, రూ.పదివేల నగదు అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి, ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మట్ట వెంకటేశ్వరరావ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు -2 సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో గ్రేడ్ -5 సచివాలయ కార్యదర్శి తనపై దురుసుగా ప్రవర్తించారని నగరం పిహెచ్‌సి వైద్యాధికారిణి కె.స్వర్ణలత ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు.దీనిపై విచారణ నిర్వహించి భద్రత కల్పించాలని ఆమె కోరారు. రోగులను పరీక్షించేసేందుకు ఏర్పాటు చేసిన టేబుల్ ను లాగేశారని దీంతో కాలికి దెబ్బ తగిలిందని ఆమె వాపోయారు.



ఎంపిడిఒ కు ఫిర్యాదు చేస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారి

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఈ విషయమై కార్యదర్శి కి మెమో జారీచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక శాఖ గ్రంథాలయానికి ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ అధినేత దివిలి సత్యనారాయణ నిరుద్యోగుల సౌకర్యార్థం వివిధ పోటీ పరీక్షలకు ఉపకరించే పుస్తకాలను అందజేశారు. పోలీస్, ఎస్ఐ, బ్యాంక్ ఎస్ఎస్‌సి ఎపి పిఎస్‌సి ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు స్టడీ మెటీరియల్ వినియోగం చుకుని ఉద్యోగాలకు పొందాలని గ్రంథాలయ పాలకులు కల్యాణోండ సత్య నారాయణ కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ స్థలదాత మూది నారాయణ స్వామి, మాజీ జడ్‌పిటిసి శిడగం వెంకటేశ్వరరావు, వైసిపి మండల ఇన్చార్జ్ బదిరెడ్డి గోవిందబాబు, కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్ తొండారపు రాంబాబు, జుజ్జెన వీర్రాజు, విశ్రాంత ఉద్యోగులు చెన్నాప్రగడ సత్యగాంధీ, మజ్జి గంగాధర్ రావు, యస్ ఎస్ బాబు పాల్గొన్నారు.

కళాశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - కాజులూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యుత్ అంతరాయాన్ని అధిగమించేందుకు విద్య కమిటీ ఛైర్మన్ మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ మహాలక్ష్మి దంపతులు బుధవారం రూ.30 వేల విలువచేసే ఇన్వర్టర్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రినిపాల్, అధ్యాపకులు దాతను సత్కరించారు.